క్లుప్తంగా

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ



పనులు పరిశీలిస్తున్న ఇన్‌చార్జి ఎంపీవో

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం అందుగులపల్లిలో బుధవారం చేపట్టిన పారిశుధ్య పనులను ఇన్‌చార్జి ఎంపీవో శరత్‌బాబు పరిశీలించారు. వ్యాధుల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు.

చెట్లకొమ్మల తొలగింపు



చెట్లకొమ్మలు తొలగిస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

కమాన్‌పూర్: మండలంలోని గుండారం–పిల్లిపల్లె ప్రధాన రహదారి వెంట విద్యుత్ తీగలకు ఆనుకొని ఉన్న చెట్లకొమ్మలను బుధవారం విద్యుత్‌శాఖ సిబ్బంది తొలగించారు. ఇటీవల సాక్షి దినపత్రికలో 'ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు' అనే కథనం ప్రచురితం కావడంతో విద్యుత్ సిబ్బంది స్పందించారు. వైర్ల కింద ఉన్న చెట్లకొమ్మలను తొలగించి విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా చేశారు. సమస్యను వెలుగులోకి తీసుకుచ్చిన 'సాక్షి'కి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

రైతుభరోసా సంబరాలు



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఓదెల: మండలంలోని కొలనూర్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవిగౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయరమణారావు చిత్రపటానికి బుధవారం క్షీరాభిషేకం చేశారు. అనంతరం టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. పొత్కపల్లి సింగిల్‌విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిశెట్టి రాహుల్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య, హరికాంత్, మాజీ సర్పంచ్ పుప్పాల శంకర్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



కాల్వశ్రీరాంపూర్: పాండవుల గుట్ట సమీపంలో నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయానికి కాల్వశ్రీరాంపూర్ మాజీ జెడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి రూ.లక్ష విలువ చేసే ఒక లారీ ఇటుక లోడ్‌ను అందజేశారు. పాండవుల గుట్ట సమీపంలో జరిగే ఆయల నిర్మాణ పనులను ఆయన బుధవారం పరిశీలించారు. తిరుపతిరెడ్డికి అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. ఆడెపు రాజు, ఓరుగంటి కొమురయ్య, పెద్దిరెడ్డి వీరారెడ్డి, ఓడ్నాల శ్రీనివాస్, ఓరుగంటి కొమురయ్య, పెద్దిరెడ్డి వీరారెడ్డి, శ్రీనివాస్, కుమార్, రవి, స్వామి తదితరులు ఉన్నారు.

దేశవ్యాప్త కార్మిక సమ్మె విజయవంతం చేయండి



సమ్మె నోటీసు అందజేస్తున్న సీపెల్లి రవీందర్

పాలకుర్తి: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న కార్మికసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్ పిలుపునిచ్చారు. పాలకుర్తి మండల గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి బుధవారం ఎంపీడీవో రామ్మోహనచారికి సమ్మె నోటీసు అందజేశారు. అదేవిధంగా పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 27న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ధర్నాలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సీఐటీయూ మండల కమిటీ అధ్యక్షుడు బూడిద రామస్వామి, కట్ల స్వామి, కుక్క అనిల్, స్వరూప, మల్లేశ్, రఫీక్ పాల్గొన్నారు.



యథేచ్ఛగా భూకబ్జా

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఎగ్లాస్‌పూర్ గ్రామంలో ప్రభుత్వ భూమి యథేచ్ఛగా కబ్జాకు గురవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రామ శివారులోని సర్వే నెంబర్లు 116, 117లోని ప్రభుత్వ భూమిలో సుమారు 20మంది రైతులు సాగు చేసుకుంటున్నారు. కాగా సదరు భూమి మధ్యలో ఉపాధిహామీ నిధులతో మట్టి రోడ్డు నిర్మించారు. ఇటీవల అదే సర్వే నెంబర్‌లో ముందున్న ఓ వ్యక్తి ఉపాధిహామీ నిధులతో వేసిన రోడ్డును కబ్జా చేస్తుండడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నట్లు రైతులు తెలిపారు. దీనిపై రెవెన్యూ అధికారులు దృష్టిసారించాలని కోరారు. ఉపాధి రోడ్డు కబ్జాపై సంబంధిత ఈజీఎస్ ఏపీవో రమేశ్‌ను వివరణ కోరగా తన దృష్టికి రాలేదని, క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలిస్తానని ఆయన పేర్కొన్నారు.



రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ 18వ డివిజన్ అల్లూరు గ్రామంలోని న్యూమిలీనియం స్కూల్ ఎదుట నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వాల్ నుంచి డ్రైనేజీ నీరు రోడ్డుపై పారుతోంది. అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఏరియా వాసులు వాపోతున్నారు. డ్రైనేజీ నీరు రోడ్డుపైకి రావడంతో దుర్వాసన వస్తోందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై మున్సిపల్ శానిటరీ సూపర్‌వైజర్‌ను అడగగా ఇప్పటికే మూడుసార్లు డ్రైనేజీని శుభ్రం చేసినట్లు తెలిపారు. లోపల డ్రైనేజీ పైపులు పగిలాయని, దీంతో డ్రైనేజీ నీరు వెళ్లకుండా మట్టి అడ్డు వస్తోందని చెప్పారు. కొత్త పైపుల కోసం పై అధికారులకు తెలిపినట్లు పేర్కొన్నారు. అధికారులు స్పందించి పైపులైన్‌కు మరమ్మతు చేయాలని డివిజన్ వాసులు కోరుతున్నారు.

మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ



రామగుండం: కార్పొరేషన్ 20వ డివిజన్ పరిధిలోని మల్యాలపల్లి ఎస్సీ కాలనీకి వచ్చే మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్ కొంతకాలంగా లీకేజీ అవుతోంది. దీంతో తాగునీరు వృథా పోతుంది. తాగునీటి సరఫరా సమయంలో నీరు లీకేజీ అవుతూ డ్రైనేజీలో చేరుతోంది. నీటి సరఫరా నిలిచిపోయిన తర్వాత డ్రైనేజీలోని నీరు పైపునకు పడిన రంధ్రం నుంచి లోనికి వెళ్తోందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఎస్సీ కాలనీకి చెందిన చిలుముల సురేశ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేసినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అతను ఆరోపించాడు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి పైపులైన్ పునరుద్ధరణ పనులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ప్రతీ వ్యాపారి ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ కమిషనర్

కోల్‌సిటీ: ప్రతీ వ్యాపారి తప్పనిసరిగా డీ–ఓ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి సూచించారు. 100రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం ట్రేడ్ లైసెన్స్‌పై 48వ డివిజన్‌లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంతంలో ఉన్న దుకాణదారులకు డిప్యూటీ కమిషనర్ అవగాహన కార్యక్రమం చేపట్టారు. ట్రేడ్ లైసెన్స్‌తో వ్యాపారులు పొందే ప్రయోజనాలను వారికి వివరించారు. అలాగే 100రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వివిధ చోట్ల మురుగు కాలువల్లో పూడికతీత, గోడలపై సందేశాత్మక చిత్రాలతో పెయింటింగ్స్ తదితర పనులు నిర్వహించారు. ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, వార్డు అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌బీఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న యువకులు, ఉద్యోగులు

పెద్దపల్లిరూరల్: జిల్లా ప్రభుత్వాసుపత్రి ఆవరణలోని బ్లడ్ బ్యాంకు వద్ద బుధవారం ఎస్‌బీఐ (ఏసీబీ) బ్రాంచి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎస్‌బీఐ బ్యాంకు 70వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా (సాత్ దశక్ దేశ్ కే సాత్ పేరిట) ఈ రక్తదాన శిబిరం నిర్వహించినట్టు బ్యాంకు మేనేజర్ పవన్‌కుమార్, హెచ్‌ఆర్ మేనేజర్ విజయరావు తెలిపారు. బిజినెస్ మెట్రిక్స్‌లోనే కాకుండా కస్టమర్ సర్వీస్, అసెట్ క్వాలిటీలో స్థిరమైన ఫలితాలు సాధించిందన్నారు. బ్యాంకు ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. రక్తదాన శిబిరంలో ఉద్యోగులు, యువకులు 20మంది రక్తదానం చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా మాజీ సైనికోద్యోగుల సంఘం అధ్యక్షుడు మేకల విజయ్‌కుమార్, కల్వల రాజేశం, సంతోష్ పాల్గొన్నారు.

రైల్వే అధికారులకు సమ్మె నోటీసు అందజేత

రామగుండం: దేశవ్యాప్తంగా జూలై 9న చేపట్టే సమ్మె దృష్ట్యా ముందస్తుగా బుధవారం రామగుండం రైల్వే అధికారులకు సీఐటీయూ నాయకులు సమ్మె నోటీసు అందజేశారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా తెలంగాణ రైల్వే క్యాజువల్ కాంట్రాక్టు, ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రామగుండం రైల్వే సీఅండ్‌డబ్ల్యూ వ్యాగన్ వర్క్‌షాపు ఇన్‌చార్జి ఏడీఎంఈ మల్లికార్జున్‌రావు, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ పాండుకు సమ్మె నోటీసు అందజేశారు. సీఐటీయూ ప్రతినిధులు రామాచారి, భిక్షపతి, యాసిన్, మహేశ్, కోశాధికారి తిరుపతి, లాల్ నాయక్, వినోద్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

• కొలనూర్‌లో మడేలేశ్వరస్వామి ఉత్సవాలు

ఓదెల: మండలంలోని కొలనూర్ గ్రామంలో రజకుల ఆరాధ్యదైవమైన మడేలేశ్వరస్వామి ఉత్సవాలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని రజకులు పెద్దఎత్తున డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లి ఊర చెరువు కట్టపైనున్న ఆలయంలో నేవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో రజకులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

• పేద కళాకారుడికి ఆర్థికసాయం

సుల్తానాబాద్: మండల కేంద్రానికి చెందిన పేద కళాకారుడు వడ్లూరి శ్రీనివాస్‌కు సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పడాల అజయ్‌గౌడ్ బుధవారం రూ.10వేలు అందజేశారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పేదలకు అండగా నిలిచేందుకు తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు.

• నేడు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ 19వ డివిజన్ న్యూమారేడుపాకలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం జు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి అరవిందచారి తెలిపారు. ఆలయంలో కమిటీ సభ్యులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆషాడమాసం సందర్భంగా ఆలయంలోని దుర్గామాత, పోచమ్మ దేవత అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి బోనాలు సమర్పించనున్నట్లు ఆలయ నిర్వాహకులు కొండిల్ల రామచంద్ర, పూజారి పేర్కొన్నారు. పూజల్లో గ్రామ ప్రజలు పాల్గొని దుర్గామాత అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని కోరారు.

• మున్సిపల్ కమిషనర్ బదిలీ

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ బుధవారం బదిలీ అయ్యారు. హసన్‌పర్తి నుంచి పదోన్నతిపై మున్సిపల్ కమిషనర్‌గా టి.రమేశ్‌కు సుల్తానాబాద్‌కు రానున్నారు. శనివారం బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.

• విద్యుత్ షాక్‌తో మూడు మేకలు మృతి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం మూలసాలలో బుధవారం విద్యుత్ షాక్‌కు గురై మూడు మేకలు మృతిచెందాయి. గ్రామానికి చెందిన దాసరి సదయ్యకు చెందిన మూడు మేకలు ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలో విద్యుత్ తీగలు తెగిపడడంతో వాటికి తగిలి మరణించాయని సదయ్య తెలిపాడు. రూ.30వేల మేర నష్టం కలిగిందని, ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

• ఉపాధ్యాయుడికి మెమో జారీ

ఎలిగేడు: మండలంలోని నర్సాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న పులి వెంకటేశ్వర్‌రెడ్డి ఈనెల 23న పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించకుండా కుర్చీలో కూర్చొని నిద్రిస్తున్న విషయంపై పలు పత్రికల్లో వార్తా కథనాలు వచ్చాయి. స్పందించిన విద్యాశాఖ అధికారులు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు పులి వెంకటేశ్వర్‌రెడ్డికి మెమో జారీ చేసినట్లు ఎంఈవో నరేంద్రచారి తెలిపారు. సదరు ఉపాధ్యాయుడు దీనిపై మూడురోజుల్లోగా లిఖిత పూర్వకంగా సంజాయిషీ ఇవ్వాలని మెమోలో ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంఈవో పేర్కొన్నారు.

• మహిళా సంఘాల ప్రతినిధులకు అవగాహన

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండల జాగృతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో గ్రామ మహిళా సంఘం ప్రతినిధులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారిగా ఎన్నికైన వారికి విధులు, బాధ్యతలతో పాటు ప్రభుత్వం సెర్ప్ ద్వారా చేపట్టే కార్యక్రమాలపై ఏపీఎం సంపత్ అవగాహన కల్పించారు. మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. సీనియర్ పీఆర్‌పీలు ఉపేంద్ర, కృష్ణవేణి, సీసీ శ్రీనివాస్, రజిత, లక్ష్మి, సతీశ్, రాజ్‌కుమార్, కృష్ణ ఉన్నారు.

• టీయూడబ్ల్యూజే జిల్లా నాయకుడికి సన్మానం

రామగుండం: ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన టీయూడబ్ల్యూజే ఎన్నికల్లో జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన కొలిపాక మనోహర్‌రెడ్డిని అతని స్వగ్రామమైన పెద్దంపేటలో మార్నింగ్ వాకర్స్ బృందం బుధవారం సన్మానించారు. వాకర్స్ బృందం ప్రతినిధులు కొలిపాక మధుకర్‌రెడ్డి, గంగారపు శ్రీనివాస్‌గౌడ్, పుట్ట శ్రీనివాస్‌యాదవ్, తమ్మనవేణి సతీశ్, గుర్రం యాదగిరిగౌడ్, తిరుపతిగౌడ్, పానగంటి మల్లేశ్, శ్రీనివాస్, నారాయణ పాల్గొన్నారు.

• జూలపల్లిలో బీజేపీ రచ్చబండ

జూలపల్లి: దేశంలో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం బాటలు వేసిందని పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల మహేశ్ అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం జూలపల్లిలో గ్రామస్తులతో కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలపై రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు మెండె శ్రీకాంత్, పొట్టాల అశోక్, నల్ల గంగారెడ్డి, గనవేని అజయ్, సాయి, నర్సయ్య, సందీప్ ఉన్నారు.

• చివరి దశకు రైతుభరోసా

జూలపల్లి: మండలంలో రైతులకు పెట్టుబడి సాయం రైతు భరోసా నిధుల జమ చివరి దశకు చేరుకుంది. ఇప్పటికే మండలంలో 10,369 మంది రైతులకు గాను 10,347 మంది రైతులకు వివిధ బ్యాంకుల ద్వారా రైతుభరోసాను ప్రభుత్వం ఆయా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. ఇప్పటి వరకు రూ.10.47కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారు. మరో 22 మంది రైతులకు సంబంధించిన రైతు భరోసా నిధులు రెండు రోజుల్లో జమ చేస్తారని మండల వ్యవసాయాధికారిణి ప్రత్యూష తెలిపారు.

విద్యార్థికి సన్మానం



సన్మానిస్తున్న ఉపాధ్యాయుల బృందం

రామగుండం: కేంద్ర ప్రభుత్వం అందించే మెరిట్ స్కాలర్‌షిప్ పొందేందుకు గత నవంబర్‌లో దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రవేశ పరీక్షలో అంతర్గాం హైస్కూల్ విద్యార్థి కట్ట ప్రణయ్ ఎంపికయ్యాడు. బుధవారం ఉపాధ్యాయుల బృందం ప్రణయ్‌తో పాటు అతడి తల్లిదండ్రులను సన్మానించారు. కాగా స్కూల్ ఇన్నోవేటివ్ మార్గాన్ (ఎస్ఐఎం)2024–25 విద్యా సంవత్సరంలో జాతీయ స్థాయిలో ప్రాజెక్టుకు ఎండీ.షోయబ్, ఎ.గణేశ్, జి.రాంచరణ్, గైడ్ టీచర్ వి.పద్మావతి ఎంపికయ్యారు. వీరందరినీ ఉపాధ్యాయుల బృందం సన్మానించింది. అంతర్గాం ఎంఈవో ఏకాంబరం, పీడీ తుల శోభారాణి, ఉపాధ్యాయులు ఉన్నారు.

నేటి నుంచి వారాహి నవరాత్రి ఉత్సవాలు

పాలకుర్తి: మండలంలోని కుక్కలగూడుర్‌లో ఇటీవల నూతనంగా నిర్మించి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించిన శ్రీఅమృతలింగేశ్వర త్రిశక్తి అమ్మవార్ల దేవాలయంలో గురువారం నుంచి ఆషాడ సప్తవారాహి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. జూన్ 26 నుంచి జూలై 4వ తేదీ వరకు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. అదేవిధంగా గుడి అభివృద్ధికి ఆచర్ల లలిత–వెంకటరమణ దంపతులు రూ.55వేల విరాళం అందజేశారని, ఇప్పటివరకు ఆలయ నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి గాను ఇప్పటివరకు దాదాపు రూ.50లక్షల వరకు ఖర్చు అయ్యాయని, వీటిలో గ్రామస్తుడు ఎన్ఆర్ఐ పోతురాజుల అంబికా–రాధాకిషన్ కుటుంబసభ్యులు రూ.35లక్షలు, విరాళాల రూపంలో దాతల నుంచి రూ.14లక్షల వరకు వచ్చినట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ ఐదో డివిజన్‌లో 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్ బిగించాలని విద్యుత్‌శాఖ ఏఈకి వినతిపత్రం అందించినట్లు మాజీ కార్పొరేటర్ వెంగల పద్మలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నర్రాశాలపల్లెలో 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ తరచూ ఫ్యూజ్ పోవడంతో పాటు పలుసార్లు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందన్నారు. విద్యుత్ అధికారులు స్పందించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యలు తొలగించాలని కోరారు.

అవార్డు గ్రహీతలకు ఆత్మీయ సన్మానం



జ్యోతినగర్: ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన సమతా సైనికదళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల–నగేశ్ దంపతులు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ దళిత సేవారత్న అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఎన్టీపీసీలోని సమతా గ్రంథాలయంలో సమతా సైనికదళ్ ఎన్టీపీసీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న, సమతా సైనికదళ్, సమతా ఫౌండేషన్ సభ్యులు చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, శాంతికుమార్, శివప్రసాద్, లవన్ కుమార్, మహేశ్ పాల్గొన్నారు.

దోమల నిర్మూలనకు చర్యలు చేపట్టాలి

పెద్దపల్లిరూరల్: వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్ రైతువేదికలో బుధవారం రాఘవాపూర్, రాగినేడు పీహెచ్‌సీల వైద్యాధికారులు మమత, శ్రావన్, కార్యదర్శులు అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. వైద్యసిబ్బంది ఇంటింటికీ వెళ్లి వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పాటించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించాలన్నారు.

విద్యుత్ సమస్య పరిష్కరించాలి

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ లక్ష్మీపురం గ్రామంలో కొన్ని నెలలుగా అప్రకటిత విద్యుత్ కోతలతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో బిల్ కలెక్షన్‌కు వచ్చిన సీనియర్ అసిస్టెంట్ మల్లేశం, జూనియర్ లైన్‌మెన్ వెంకటేషంను బుధవారం గ్రామస్తులు నిలదీశారు. విద్యుత్ సమస్య పరిష్కరిస్తేనే బిల్లులు వసూలు చేయాలని తెలిపారు. కందుల సతీశ్, కన్నూరి శంకర్, గౌస్, రమేశ్, కనకయ్య, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సింగరేణి వార్తలు

బదిలీపై వెళ్తున్న మేనేజర్‌కు సన్మానం



సన్మానిస్తున్న మైనింగ్ సిబ్బంది

గోదావరిఖని: ఆర్జీ–2 ఏరియా ఓసీపీ–3లో సేఫ్టీ ఆఫీసర్‌గా పనిచేస్తూ ఓసీపీ–1 మేనేజర్‌గా పదోన్నతితో బదిలీపై వెళ్తున్న రావుల పాపయ్యను బుధవారం మైనింగ్ సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో మైనింగ్ సిబ్బంది, నాయకులు మాదాసి రామ్మూర్తి, డి.శ్రీనివాస్, చల్లా రవీందర్‌రెడ్డి, అజయ్, రాజన్న, రమేశ్‌బాబు, రాజేశ్, లవకుమార్, విజయకుమార్, వెంకటేశ్, గౌస్, రామకృష్ణప్ప, గురుచరణ్, జనగామ శ్రీనివాస్ పాల్గొన్నారు.

జీడీకే–11వ గనిపై సంజీవని అంబులెన్స్ ఏర్పాటు

గోదావరిఖని: సింగరేణి కార్మికుల సౌకర్యార్థం జీడీకే–11గనిపై సంజీవని అంబులెన్స్ ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఆపదలో ఉన్న కార్మికులను తరలించేందుకు సకాలంలో వాహనాలు అందుబాటులో ఉండకపోవడంతో ప్రాణాపాయంగా మారుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం గనిపై నిరంతరం అంబులెన్స్ ఉండేలా ఏర్పాటు చేసింది. కాగా స్ట్రక్చరల్ సమావేశంలో యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడంతో అంబులెన్స్ ఏర్పాటు చేయడంపై ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. టీబీజీకేఎస్ ఆర్జీ–1 జీఎం దృష్టికి తీసుకెళ్లడంతో గనిపై అంబులెన్స్ వచ్చిందని నాయకులు వాసర్ల జోసఫ్ పేర్కొన్నారు.

జీడీకే–11వ గని సందర్శన



గనిలోకి వెళ్తున్న డీఎంఎస్

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 పరిధిలోని జీడీకే–11వ గనిని ఎలక్ట్రికల్ డీఎంఎస్ కోమల్ చౌదరి బుధవారం సందర్శించారు. ప్లాన్‌ను పరిశీలించిన అనంతరం విద్యుత్ సరఫరా తదితర అంశాలను పరిశీలించేందుకు గనిలోకి వెళ్లారు. ఆయన వెంట గని ఏజెంట్ శ్రీనివాస్, ఏరియా సేఫ్టీ అధికారి సాయిప్రసాద్, గని మేనేజర్ మల్లేశం, గ్రూప్ ఇంజనీర్ ఓదెలు, రక్షణ అధికారి మల్లేశ్ ఉన్నారు.

డ్రగ్స్ నియంత్రణ వారోత్సవాలు



గోదావరిఖనిటౌన్: ప్రతిజ్ఞ చేయిస్తున్న పోలీసులు



ఓదెల: మాట్లాడుతున్న ఎస్సై దికొండ రమేశ్

గోదావరిఖనిటౌన్: డ్రగ్స్ నియంత్రణ వారోత్సవాలలో భాగంగా బుధవారం స్థానిక మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులకు ఎస్సై భూమేశ్ మత్తు పదార్థాల వినియోగంతో కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతు గంజాయి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. టీచర్లు, వన్‌టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఓదెల: యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పొత్కపల్లి ఎస్సై దికొండ రమేశ్ అన్నారు. మండలంలోని పొత్కపల్లి గ్రామంలో బుధవారం ఫ్లాష్‌మాబ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పాఠశాలల ఆవరణలో, కళాశాల పరిసరాల్లో డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా వెంటనే సమాచారం అందించాలని ఆయన కోరారు. పొత్కపల్లి హైస్కూలు బృందం, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలన ప్రతీఒక్కరి బాధ్యత

సుల్తానాబాద్: డ్రగ్స్‌ను నిర్మూలించేందుకు ప్రతీఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా శాముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల అన్నారు. మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్ వారోత్సవాల్లో భాగంగా బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ ఉమ, గురుకుల ప్రిన్సిపాల్ కృష్ణమాచార్య, సిబ్బంది పాల్గొన్నారు.



పాలకుర్తి: బహుమతి అందిస్తున్న ఎస్సై స్వామి

విద్యార్థులకు అవగాహన సదస్సు

పాలకుర్తి: బసంత్‌నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, పోలీస్ సిబ్బంది మనీషా, సురేశ్, కొమురయ్య, ఉపాధ్యాయులు శోభారాణి పాల్గొన్నారు.

వ్యాన్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా సదయ్య



ఓదెల: మల్లికార్జున వ్యాన్ ఓనర్ల అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా మండలంలోని కొలనూర్ గ్రామానికి చెందిన వీర్ల సదయ్య బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా ఉపాధ్యక్షుడిగా బీరం స్వామి, క్యాషియర్‌గా పోలం రాజ్‌కుమార్, జనరల్ సెక్రటరీ చేర్ల గురువై, సలహాదార్లు పిట్టల మహేశ్, అలోజీ, కార్యవర్గ సభ్యులుగా రమేశ్, రవి, శంకరయ్య, కృష్ణ ఎన్నికయ్యారు.